ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రభాత ఉదయం వినాయక చవితి శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున ఆదివారం పత్రిక వెలువడదు. పున:దర్శనం సోమవారం.

- మేకల దామోదర్ రెడ్డి
ఎడిటర్, ప్రభాత ఉదయం

సంపుటి: 2 | సంచిక: 149 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 7 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

## విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం

### సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి పక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు ..మిగతా 2లో

# పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

## కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన.. అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇక ఇంతకాలం టీపీసీసీ చీఫ్‌గా అద్భుతంగా పనిచేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. కాగా మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు. తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నిలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన ..మిగతా 2లో



# తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

## జిట్టా మరణవార్తతో సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

## నివాళి అర్పించిన హరీష్ రావు..జగదీశ్ రెడ్డి, కోమటిరెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం): తెలంగాణలో మలి దశ ఉద్యమంలోనే కాకుండా నాటి టీఆర్ఎస్ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ శుక్రవారం ఉదయం కన్నుమూశారు 52 ఏళ్లు బాలకృష్ణ... కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. కొన్ని రోజుల క్రితమే జిట్టా బాలకృష్ణ ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు.బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. భువనగిరిలోని మగ్గంపల్లి రోడ్డులో ఆయనకి ఉన్న ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు జరిగాయి. జిట్టా బాలకృష్ణ 1972లో నాటి నల్గొండ జిల్లా బొమ్మాయిపల్లి గ్రామంలో జన్మించారు. బీబీనగర్‌లో విద్యాభ్యాసం చేశారు. భువనగిరిలో కాలేజీ విద్యను పూర్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఉన్న జిట్టా బాలకృష్ణ...ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి చాలా పోరాటాలు చేశారు ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని ప్రజలకు ముఖ్యంగా యువతు చెప్పడంలో విజయవంతమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి ..మిగతా 2లో



# తిరుపతికి వచ్చే యాత్రికులకు మరో కొత్త అనుభూతి

## ఈ ఏడాది ఆఖరికల్లా అందుబాటులోకి

తిరుపతి,సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం): తిరుపతి రైల్వే స్టేషన్.ఎప్పటి నుంచో వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి జరగబోతుందని వినిపిస్తున్న మాట.అయితే ఇప్పుడు అది సాకారం కాబోతోం.తిరుపతి రైల్వే స్టేషన్ తలమానికంగా నిలవబోతోం.తిరుపతి రైల్వే స్టేషన్. ఎప్పటి నుంచో వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి జరగబోతుందని వినిపిస్తున్న మాట.అయితే ఇప్పుడు అది సాకారం కాబోతోం.తిరుపతి రైల్వే స్టేషన్ తలమానికంగా నిలవబోతోం.రూ. 300 కోట్ల అభివృద్ధి పనులతో అత్యాధునిక సౌకర్యాలను అంచబోతోం.తిరుమలకు వచ్చే భక్తులకు కొత్త అనుభూతిని ఇవ్వనుం.ఏడాకి 6 కోట్ల మంది యాత్రికులు రాకపోకలు సాగించే రైల్వే స్టేషన్ అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే అందుబాటులోకి రానుం.దాదాపు ఏడున్నర ఎకరాల విస్తీర్ణంలో ఈ ఏడా ఆఖరి కంతా అత్యాధునిక సేవలతో తిరుపతి రైల్వే స్టేషన్ కొంత భాగం అందుబాటులోకి రాబోతోం.2022 ఆగస్టులో ప్రారంభమైన తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను ఢిల్లీకి చెందిన ..మిగతా 2లో

# ప్రచారంలో దూసుకుపోతున్న కమలా హ్యారిస్

## ఉదారంగా విరాళాలు అందచేస్తున్న ప్రజలు



వాషింగ్టన్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళ్తున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌నకు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం. డెమోక్రట్ తరపున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30లక్షల మంది దాతల నుంచి 36.1కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

# రాష్ట్రపతి పరిశీలనకు అపరాజిత బిల్లు

## పంపించిన గవర్నర్ ఆనందబోస్



కోల్‌కతా, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం): అత్యాచారం, హత్య కేసుల్లో నిందితులకు మరణ శిక్ష విధించేలా పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఆమోదించిన అపరాజిత బిల్లును ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పరిశీలనకు శుక్రవారంనాడు పంపారు. ఈ మేరకు రాజ్‌భవన్ మీడియా సెల్ ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతవారంలో 'అపరాజిత మహిళ, శిశు (పశ్చిమబెంగాల్ క్రిమినల్ చట్టాల సవరణ) పేరుతో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును బెంగాల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం దీనిని గవర్నర్‌కు ప్రభుత్వం పంపింది. ఈ నేపథ్యంలో బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో ట్రెయినీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడం, వైద్యుల నుంచి ..మిగతా 2లో



# హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం

## కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం): హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ హస్తం కండువా వేసుకున్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జరిపిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం వినేశ్ ఫొగాట్, బజ్‌రంగ్ పునియా. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఆ ఫొటోను కాంగ్రెస్ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దాంతో వారు కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమంటూ వచ్చిన వార్తలు.. తాజాగా నిజమయ్యాయి. ఇదిలాఉంటే.. నేడో, రేపో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసే అవకాశాలున్నాయి. అందులో వీరికి ..మిగతా 2లో

# వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత



మొదటి పేజీ తరువాయి...

5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు పరిస్థితిని వివరించారు.

## తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జిట్టా బాలకృష్ణారెడ్డి(తన ప్రాంత ప్రజల కోసం ఎంతో తపనపడ్డారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అనేక పోరాటాల్లో కలిసి పనిచేశామని గుర్తు చేసుకున్నారు. బాలకృష్ణారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణం తీరని లోటన్నారు. వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిట్టా బాలకృష్ణారెడ్డి భౌతికకాయానికి మాజీ మంత్రి హరీశ్ రావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. హరీశ్ రావు వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఉన్నారు. ఇదిలావుంటే జిట్టా బాలకృష్ణా రెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, జిట్టా అభిమానులు అడ్డగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పి అక్కడి నుంచి బయటపడ్డారు.

## పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి...

పార్టీలో ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013, 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారు.

## హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి...

టికెట్లు దక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి.అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. దాంతో ఆమె భవిష్యత్తు ప్రయాణంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఆమె ఒలింపిక్స్ ముగించుకొని స్వదేశానికి చేరుకున్న సమయంలో.. ఎయిర్‌పోర్టు వద్ద కాంగ్రెస్ (అనీనిణస।బబ) ఎంపీ దీపిందర్ హుడా ఆమెకు స్వాగతం పలికారు. అంతకుముందు కూడా వినేశ్‌ను రాజ్యసభకు పంపాలంటూ కొంతమంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై పలువురు మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో జరిగిన ఆందోళనల్లో వినేశ్, పునియా కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గత హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వినేశ్ సోదరి బబితా 2019లో భాజపా (ఃఏఖ)లో చేరిన సంగతి తెలిసిందే. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో దాద్రి స్థానం నుంచి పోటీ చేసిన ఆమె.. ఓటమి పాలయ్యారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు అదే స్థానం నుంచి వినేశ్‌ను దించాలని కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే ఈసారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారనుంది. ఈ రాష్ట్రంలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## కలుషిత నీటి సమస్యలు ఉండొద్దు

### జలమండలి ఈడీఈడీ మయాంక్ మిట్టల్..



హైదరాబాద్, సెప్టెంబరు 6(ప్రభాత ఉదయం) మహానగర ప్రజలకు నీటి సరఫరా లో కలుషితం ఉండకూడదని జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్.. జలమండలి ( డివిజన్ 9) కూకట్ పల్లి పరిధిలోని కేజీహెచ్ బీ, మహంకాళి నగర్, ఎల్లమ్మబండ ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఎంసీసీ ఫిర్యాదులు, నీటి నాణ్యత, మీటర్ సమస్యలు, జీఐఎస్ సర్వే అంశాలపై ఆరా తీశారు. మహంకాళి నగర్ లో క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఫిల్లింగ్ పాయింట్ ను పరిశీలించారు. కలుషిత నీటి సమస్యలు రాకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు. ఈడీ ఈడీ మయాంక్ మిట్టల్ తో పాటు జీఎం ప్రభాకర్, మేనేజర్లు ఉన్నారు.

## తిరుపతికి వచ్చే యాత్రికులకు మరో కొత్త అనుభూతి


మొదటి పేజీ తరువాయి...

వరిందేర కన్‌స్ట్రక్చర్ పూర్తి చేస్తోం.ఈ ఏడాది ఆఖరి నాటికి ఫస్ట్ ఫేజ్ పనులు పూర్తి కానున్నాయి.ఇందులో భాగంగానే తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి రైల్వే స్టేషన్ మోడ్రైజేషన్ పనులపై రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు.సౌత్ సైట్ స్టేషన్ ్డంగ్ తోపాటు జీ ప్లస్ త్రీ భవనంలో ఎయిర్ కాన్ కోర్సెస్,ఇతర ఇంజనీరింగ్ పనులను పరిశీంచగా రైల్వే అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.రైల్వే స్టేషన్ సౌత్ సైడ్‌లో 10,800 స్క్వేర్ మీటర్ల ఫ్లోర్ ఏరియా తో జీ ప్లస్ త్రీ బ్డింగ్ నిర్మాణం పూర్తి అయ్యింది.బేస్మెంట్ పార్కింగ్ ఏరియా కాగా గ్రౌండ్ ఫ్లోర్ లో టికెట్ కౌంటర్స్,వెయిటింగ్ లాంజ్,డిపార్చర్ అరైవల్ కాన్ కోర్స్ రానున్నాయి.బేస్మెంట్ లో 200 ఫోర్ వీలర్స్,300 కు పైగా టూ వీలర్స్ కు పార్కింగ్ సౌకర్యం ఉండగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణాలు జరగనున్నాయి.ఇప్పటిదాకా రూ.143.68 కోట్లు ఖర్చు చేసి దాదాపు 56 శాతం పనులు పూర్తి చేసిన కాంట్రాక్ట్ సంస్థ సౌత్ సైడ్ స్టేషన్ బ్డింగ్ లో సెకండ్ ఫ్లోర్ లో కామన్ వెయిటింగ్ హాల్ ఏరియా,ఫిమేల్ వెయిటింగ్,ఏరియా ఫుడ్ కోర్ట్స్,టాయిలెట్స్,క్లాక్ రూమ్ నిర్మాణ పనులను చేపట్టింది.థర్డ్ ఫ్లోర్ లో రన్నింగ్ రూమ్,టిటీఈలకు రెస్ట్ రూములు,రైల్వే ఆఫీసులుతోపాటు 8 ఫ్టలు,2 ఎస్కలేటర్లను నిర్మిస్తోంది.ఇలా తిరుమలకు వచ్చే యాత్రికులకు కొత్త అనుభూతిని కలిగించేలా జరుగుతున్న అభివృద్ధి పనుల పై తిరుపతి ఎంపీ గురుమూర్తి స్వయంగా పరిశీంచారు.పనుల పురోగతి,రైల్వే అండర్ డ్జిలు,ఫుట్ ఓవర్ బ్రిడ్జి లపై రైల్వే ఇంజనీరింగ్ తో చర్చించారు.6 ప్లాట్ ఫామ్ లు,ఫిట్ ఏరియాలను తనిఖీ చేశారు.ప్రస్తుతం 90 రైళ్ల రాకపోకలు,దాదాపు 90 వేల మంది యాత్రికులకు సేవలంస్తున్న తిరుపతి రైల్వే స్టేషన్ మోడ్రైజేషన్ తో రోజూ 1.50 లక్షల మం ప్రయాణికుల అవసరాలను తీర్చనుం.ఇక తిరుపతి రైల్వే స్టేషన్ అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి జరుగుతోందన్న తిరుపతి ఎంపీ గురుమూర్తి మాజీ సిఎం జగన్ ప్రోత్సాహంతో సాధ్యమైందన్నారు.వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్ గా మారబోతోందన్న ఎంపీ ఇప్పటికే సౌత్ బ్లాక్ పూర్తి అయ్యిందని,ఈ ఏడా డిసెంబర్ నాటికి తిరుపతి కొచ్చే యాత్రికులు,ప్రయాణీకులకు అందుబాటులోకి వస్తుందన్నారు.తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ మధ్య అనుసంధానంగా స్కై వాక్ రాబోతుందన్నారు ఎంపీ. తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి అలిపిరి వరకు రోప్ నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేస్తున్నామని 2 వేల మంది రోప్ ద్వారా వెళ్ళేలా చర్యలు తీసుకున్నట్లు ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.

## రాష్ట్రపతి పరిశీలనకు అపరాజిత బిల్లు

మొదటి పేజీ తరువాయి...

నిరసనలు వెల్లువెత్తడంతో ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. ఈ క్రమంలోనే అత్యాచార, హత్య నిందితులకు మరణశిక్ష విధించేలా అసెంబ్లీలో పది రోజుల్లోగా తీర్మానం చేస్తామని ప్రకటించిన మమతా బెనర్జీ ఆ గడువులోగానే సభలో బిల్లు ప్రవేశపెట్టారు. బిల్లుపై చర్చ అనంతరం అసెంబ్లీ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. బిల్లును పెండింగ్‌లో పెట్టకుండా గవర్నర్ సైతం హుందాగా దీనిని ఆమోదించాలని మమతా బెనర్జీ ఈ సందర్భంగా కోరారు.



## ఒక్క అడుగుతో ప్రారంభం.. ఖైరతాబాద్ వినాయకుడికి 70 ఏళ్ల చరిత్ర

హైదరాబాద్,సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం): హైద్రాబాద్ మహానగరంలో ఏటా గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.అందులో ఖైరతాబాద్ గణేశుడిది ప్రత్యేక స్థానం ఉ ం.ప్రతి ఏడా ఒక ప్రత్యేక అవతారంలో దర్శనమిచ్చే గణనాథుడు ఈసారి 'శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతి'గా భక్తులకు దర్శనమివ్వనున్నాడు.ఖైరతాబాద్ వినాయకుడిని 70 ఏళ్ల చరిత్ర ఉం.ఈ ఏడా లంబోధరుడు 7 తలలు,14 చేతులు,తలలపై నాగసర్పాలు%ా%పీఠం అన్నీ కపి 70 అడుగుల ఎత్తులో కొలువుతీరనున్నాడు.గతంలో తయారైన సప్తముఖ గణపతికి భిన్నంగా ఈ సారి విగ్రహాన్ని తయారుచేసిన్నట్టు శిల్పి చెప్పారు.చరిత్ర..1893లో మహారాష్ట్ర పుణె కేంద్రంగా సర్వ జనైఖ్య గణేశ్ ఉత్సవాలకు నాయకులు పిలుపునిచ్చారు.గణపతి ఉత్సవాలను సామాజిక వేదికలుగా చేసి కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు.ఈ వేడుకల్లో కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ పాల్గొన్నారు.లోకమాన్య బాలగంగాధర తిలక్ గణేశోత్సవానికి జాతీయ గుర్తింపు ఇవ్వడంలో కీలకపాత్ర పోషించారు.నాటి నుంచి వినాయక నవరాత్రులు మహారాష్ట్రను దాటి భారతదేశమంతటా నిర్వహించడం ఆనవాయితీగా మారిం.కాగా..1954లో ఒక్క అడుగుతో ఖైరతాబాద్ గణేషుడు ప్రారంభమయ్యాడు.2014లో 60 అడుగుల ఎత్తుతో షష్టి పూర్తి మహోత్సవం కూడా ఘనంగా నిర్వహించారు.ఒక్క అడుగుతో ప్రారంభం..హైదరాబాదులోని ఖైరతాబాద్ ప్రాంతంలో 1954లో 1 అడుగుల (0.30 మీ) ఎత్తైన గణేశుడి విగ్రహం స్థాపించబడిం.1893లో బాలగంగాధర తిలక్ ఇచ్చిన పిలుపుతో స్ఫూర్తి పొంద భారత స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త, మాజీ కార్పొరేటర్ అయిన సింగరి శంకరయ్య ఈ పండుగను ఐక్యతకు గుర్తుగా జరుపుకోవాలని ప్రారంభించారు.ఏడాకో అడుగు పెంచుకుంటూ 60 అడుగులకు పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు.ఈ ఏడాది 70వ సంవత్సరం కావడంతో ఏకండా 70 అడుగు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఖైరతాబాద్ గణేషుడు%ా %.కొన్నాళ్ళు లడ్డూ నైవేద్యంలో కూడా అందరి దృష్టిని ఆకర్శించాడు.అయితే లడ్డూ పంపిణిలో జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ఆ ఆచారాన్ని నిపివేశారు.ఖైరతాబాద్ గణేష్ చేతిలో కేవలం బొమ్మ లడ్డు మాత్రమే ఉంటుం.ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 55 అడుగుల జంజం,50 అడుగుల కండువా సమర్పించడం ఆనవాయితీ.




రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు

## అడ్డదిడ్డంగా పార్కింగ్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారులు ఇరుకుగా ఉండటంతో పోలీసు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోడ్లపైనే అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రధాన రహదారుల వెంట ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పలు చోట్ల ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంతో షాపింగ్ కోసం వచ్చిన వారు తమ వాహనాలను రోడ్డు పైనే పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఓ వైపు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పిస్తు ఉన్నా... మరో వైపు వాహనదారులు తమ వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. రాజవీధి, పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, కృష్ణవేణి చౌరస్తా, రాజీవ్ మార్గ్, తదితర ప్రాంతాలలో వాహనదారులు అడ్డూ అదుపు లేకుండా నడిరోడ్డుపై పార్కింగ్ చేసి ఉండడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఎక్కువగా ట్రాఫిక్ సిగ్నల్స్ కేంద్రాల వద్ద డ్యూటీ, డ్రంక్అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు చేయడమే సరిపోతోంది. ఇక రోడ్లపైనే పార్కింగ్ చేసిన వాహనాల విషయంలో దృష్టిపెట్టడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీస్ అధికారులు చొరవ తీసుకొని ప్రైవేటు వాహనాలను రోడ్డు మీదనే పార్క్ చేయకుండా చూడాలని పాదాచారులు కోరుతున్నారు.

## బుద్వేల్ నీటి శుద్ధి కేంద్ర పునర్వినియోగానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి



బుద్వేల్ రిజర్వాయర్ ను పరిశీలిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి



ఉప్పర్ పల్లి వద్ద పొంగిపొర్లుతున్న డ్రైనేజీని పరిశీలిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి



ఎం సి సి రిజిస్టార్‌ను తనిఖీ చేస్తున్న అశోక్ రెడ్డి



మంచినీటి సరఫరా మహిళతో మాట్లాడుతున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

**జలమండలి ఎండి అశోక్ రెడ్డి**
**మంచినీటి సరఫరాలో నాణ్యత లోపించకూడదు**
**నగరంలో జలమండలి ఎండీ పర్యటన**
**వరుసగా మూడో రోజు పలు ప్రాంతాల సందర్శనలి**
**ఎంసీసీ ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని ఆదేశం**
**వినాయక నవరాత్రులకు జలమండలి ప్రత్యేక ఏర్పాట్లు**

హైదరాబాద్, సెప్టెంబరు 6(ప్రభాత ఉదయం) నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు నాణ్యత అంశాలపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పర్యటన వరుసగా మూడో రోజు కొనసాగింది. శుక్రవారం రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ పరిధిలోని చింతల్ మేట్ - రాజేంద్రనగర్ ప్రధాన రహదారి వద్ద జీహెచ్ఎంసీ నాలా ధ్వంసమైన ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సీవరేజీ లీకేజీ తొలగించే పనుల్ని పరిశీలించారు. అనంతరం గోల్డెన్ హైట్స్ రిజర్వాయర్ ను సందర్శించారు. రిజర్వాయర్ ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ప్రైవేటు వ్యక్తులకు ప్రవేశం నిషేధించాలని ఆదేశించారు. ఇదే కాంపౌండ్ లో సెక్షన్ ఆఫీస్ నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖాళీగా ఉన్న ప్రదేశంలో గార్డెనింగ్ పనులు చేపట్టాలని తెలిపారు. అలాగే క్లోరిన్ రూమ్ ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. క్లోరిన్ స్టాక్ స్థితిగతులు, ముగింపు దశకు రాగానే.. మొబైల్ కు అలెర్ట్ మెసేజ్ వచ్చేలా ఆటోమేషన్ ప్రక్రియకు సాధ్యాసాధ్యాల్ని పరిశీలించాలన్నారు.గోల్డెన్ హైట్స్ సెక్షన్ లో జనరేటర్ కొనుగోలు చేసి.. ఏళ్ల గడిచినా.. ఇప్పటికీ కనీసం విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. తక్షణమే కనెక్షన్ ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆ తర్వాత బుద్వేల్ రిజర్వాయర్ పరిసరాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. బుద్వేల్ లో గతంలో నిర్మించిన రిజర్వాయర్ లీకేజీ అవుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన.. రిజర్వాయర్ కు మరమ్మత్తు చేపట్టి నీటి వృథా అరికట్టాలని ఆదేశించారు. అలాగే గంట గంటకూ వాటర్ లెవల్, క్లోరిన్ శాతం రిజిస్టర్ లో రికార్డు చేయడంతో పాటు.. ఆన్ లైన్ లో సైతం నమోదు చేయాలన్నారు. తద్వారా భవిష్యత్తులో అనాలసిస్ కోసం ఇది ఉపయోగపడుతుందన్నారు. బుద్వేల్ రిజర్వాయర్ లో సైతం కొత్త జనరేటర్ బిగించినా కనెక్షన్ ఇవ్వకుండా వినియోగంలోకి తేవడానికి అలసత్వం ప్రదర్శించిన అధికారుల తీరును చూసి విస్మయం చెందారు. వెంటనే జనరేటర్ కు రిపేర్లు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.అక్కడి నుంచి హైదర్ నగర్ సెక్షన్ ఆఫీసును ఎండీ అశోక్ రెడ్డి తనిఖీ చేసి.. ఎంసీసీలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులపై ఆరా తీశారు. రోడ్డుపై సీవరేజీ ఓవర్ ఫ్లోకు సంబంధించిన ఫిర్యాదు సాయంత్రం సమయంలో వస్తే.. దాన్ని మరుసటి రోజు పూర్తి చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని.. ఆలస్యానికి గల కారణాన్ని గురించి అధికారుల్ని నిలదీశారు. సీవరేజి ఓవర్ ఫ్లో విషయంలో సమయంతో సంబంధం లేకుండా.. ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయించి ఇప్పటికీ మొదలు పెట్టని పనుల వివరాలు తెలుసుకుని, ఆలస్యానికి గల కారణాల్ని నివేదించాలని ఆదేశించారు. అదే ఆవరణలో ఉన్న ఉపయోగంలో లేని పురాతన 22 ఎంఎల్డీల సామర్థ్యం గల నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఆ నీటి శుద్ధి కేంద్ర పునర్వినియోగానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అది వినియోగంలోకి వస్తే.. ఈ ప్రాంతంలో నేరుగా గండిపేట నుంచి వచ్చే నీటిని శుద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు సరఫరా చేయవచ్చన్నారు. దీని వల్ల వేరే ప్రాంతాల్లో నీటి సరఫరాలో ఒత్తిడి తగ్గుతుందన్నారు. అలాగే వేసవిలో శివారు మున్సిపాలిటీల్లో ట్యాంకర్ బుకింగ్ ఇక్కడి నుంచి సరఫరా చేసే అవకాశం ఉంటుందన్నారు. చివరగా ఉప్పర్ పల్లిలోని యాదవరెడ్డి నగర్ లో నీటి సరఫరా సమయంలో వినియోగదారులతో మాట్లాడి క్వాలిటీ, సప్లై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విలువైన నీటిని.. తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని సూచించారు. జలమండలి కిలో లీటర్ నీటిని సరఫరా చేయడానికి రూ. 50 ఖర్చు చేస్తోందని.. అలాంటి నీటిని వృథా చేయకూడదని సూచించారు. ఈ ప్రాంతంలో ఇంటికి రెండు నల్లాలను ఉండటం చూసి ఎండీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎన్ని ఇళ్లకు రెండు కనెక్షన్లు ఉన్నాయో సర్వే చేసి.. ఏవైనా అక్రమ నల్లా కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ -2 స్వామి, జీఎం సాయిలక్ష్మి, డీజీఎంలు జోహార్, మేనేజర్లు పాల్గొన్నారు.

### వినాయక నవరాత్రుల ఏర్పాట్లపై సమీక్ష:

నేటి నుంచి ప్రారంభం కానున్న వినాయక ఉత్సవాల నేపథ్యంలో మంచినీటి సరఫరా, సీవరేజి నిర్వహణపైన ప్రత్యేక దృష్టి సారించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలమండలి ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో సీవరేజి ముందస్తు నిర్వహణ చర్యలు పూర్తి చేయాలని సూచించారు. నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున వినాయక మండపాలు ఏర్పాటు చేసిన తరుణంలో ఎక్కడా సీవరేజి ఓవర్ఫ్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎదైనా సీవరేజి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించేందుకు ఎయిర్టెక్ మిషన్లు రెండు షిఫ్టుల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే, ధ్వంసమైన మ్యాన్హోళ్లను, మూత లేని మ్యాన్హోళ్లను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ఎక్కడా పైప్లైన్ లీకేజీలు లేకకుండా చూడాలని సూచించారు. జీహెచ్ఎంసీ, పోలీసు, వినాయక మండపాల నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రతిసారి లాగానే ఈసారి కూడా ఉచితంగా తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నవరాత్రుల్లో 3, 5, 7, 9వ రోజుల్లో కూడ నిమజ్జనాలు జరిగే కొలనుల వద్ద తాగునీటిని అందిస్తామని వివరించారు. తాగునీటి శిబిరాలను ఏర్పాటుచేసి తాగునీరు అందజేయనున్నట్లు చెప్పారు. నగరంలో 11వ రోజున నిమజ్జన శోభయాత్ర జరిగే అన్ని ప్రాంతాల్లో వాటర్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం: పులిగిల్ల శ్రీనివాసచారి



విశ్వకర్మ మహోత్సవ పోస్టర్ ను విడుదల చేస్తున్న సంఘం ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు శ్రీనివాసాచారి

### ఈ నెల 17న శాంతినగర్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం.. విశ్వకర్మలు మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలి

రాజేంద్రనగర్,సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం) విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కాటేదాన్ శాంతినగర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 వ తేదీన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా శ్రీ విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసచారి తెలిపారు.శుక్రవారం కాటేదాన్ శాంతినగర్ లోని శ్రీ విరాట్ విశ్వకర్మ ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రతినిధులతో కలిసి యజ్ఞ మహోత్సవానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యజ్ఞ మహోత్సవ కమిటీ సభ్యులతో కలిసి పులిగిల్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం అధ్వర్యంలో యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచాని మానవాళికి విశ్వకర్మలు మూలమని అన్ని వృత్తులకు ఆది గురువు విశ్వకర్మ భగవానుడని, జ్యోతి స్వరూపుడైన విశ్వకర్మ భగవానుడు అని కొనియాడారు.యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విశ్వకర్మ చూపిన భక్తిమార్గంలో ప్రతీ ఒక్కరు నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని ఆయన తెలిపారు.సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆలయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ కాసోజు మాధవచారి,పులిగిల్ల జ్ఞానేశ్వర్ చారి,మారోజు నరేంద్రచారి,నారోజు బ్రహ్మాచారి, రాంపల్లి రవీంద్ర చారి,పులిగిల్ల రమేష్ చారి,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వెంకట స్వామిచారి, పసునూరి చండేశ్వర్,అంతారం కృష్ణ చారి, కాసోజు విశ్వంచారి,ఇరివెంటి వెంకటాచారి,చెన్నోజి రాజు చారి, యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షుడు,సిహెచ్ జగన్మోహన్ చారి, ప్రధాన కార్యదర్శి వైనోజు మహేష్ చారి,కోశాధికారి వడ్ల ఆంజనేయులు చారి,సహాయ కోశాధికారిగా జి.శ్రీధర్ చారి, కార్యనిర్వహణ అధ్యక్షులు సిహెచ్ దిలీప్ చారి తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు

### స్వర్గీయ జి కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ప్రముఖులు

దేవరకద్ర (చిన్న చింతకుంట), సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం) దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తండ్రి జి. కృష్ణారెడ్డి మరణించడంతో శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ప్రముఖులు మండలంలోని ధమగ్నాపూర్ గ్రామంలో ఆయనను పరామర్శించి కృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన వారిలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్,నారాయణ పేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తదితర నాయకులు వున్నారు.

కృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



## పిసిసి నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం జిల్లా నాయకులు



నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర పిసిసి నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను గౌడ సంఘం నాయకులు టి ప్రేమ్ దాస్ గౌడ్, పి హరిచరణ్ గౌడ్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడే వినాయక చవితి

### గణనాధుల ప్రతిష్టకు మండపాలు సిద్ధం.. రాజేంద్రనగర్ సర్కిల్‌లో భారీ ఎత్తున మండపాలు



బుద్వేల్, సెప్టెంబర్6(ప్రభాత ఉదయం): వినాయక చవితి వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ముస్తాబయింది. వాడ వాడలో మండపాలను ఏర్పాటు చేశారు. వినాయకుడిని ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు పూజించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.


**వర్షం ఇబ్బందులు :**

ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా మండపాల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. పూజలు, భజనలు చేయడానికి వర్షాలు ఆటంకంగా మారుతాయేమోనని ఆందోళన చెందుతున్నారు. విఘ్నేశ్వరుడే పూజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మొక్కులు చెల్లిస్తున్నారు.

**ఉదయం 10 : 30 గంటలకు రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ లో పూజలు :**

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధునికి శనివారం ఉదయం 10:30 గంటలకు పూజలు నిర్వహించనున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఈ శ్రీకాంత్ తెలిపారు. నవ జ్యోతి యూత్ క్లబ్ సభ్యులు, రాజేంద్రనగర్ పట్టణ ప్రజలు, వ్యాపారులు , ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉప్పొంగిన వాగులు... తెగిపోతున వంతెనలు



పాతపాలెం కొత్తపాలెం గ్రామాల మధ్య తెగిన మట్టి రోడ్డు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)గురువారం సాయంత్రం నుంచి భారీ వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో కేటిదొడ్డి మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలో 56.4 మి.మీ. వర్ష పాతం నమోదు అయ్యింది. దీంతో వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. కల్వర్టులు, బ్రిడ్జీలపై నీళ్లు ప్రవహించటంతో నందిన్నె కుచినెర్ల గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పాతపాలెం, కొత్తపాలెం గ్రామాల మధ్య ఉన్న వాగు ఉధృత్తంగా ప్రవహించడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు కొటుకపోయింది. దీంతో ఆ రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా పాతపాలెం ఈర్లబండ మధ్య ఉన్న వాగు ఇటీవల కోతకు గురైంది. మట్టితో తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. గురువారం కురిసిన వర్షానికి పాతపాలెం ఈర్లబండ గ్రామాల మధ్య ఉన్న వాగు ఉదృత్తంగా ప్రవహించడంతో ఏ క్షణానాన్న ఏమవుతుందో అయా గ్రామాల ప్రజలకు భయాందోళనకు గురువుతున్నారు. భారీ వర్షాలకు వ్యవసాయ పంటలు నీట మునిగాయి. పలు గ్రామాల్లో పత్తి, వరి, మిరుప పంటల్లో నీరు నిలిచాయి. భూములు కోతకు గిరి అయ్యాయి.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

బుద్వేల్, సెప్టెంబర్6(ప్రభాత ఉదయం) : తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడి 50 తులాల బంగారం, రూ. 2.3 లక్షలు దోచుకెళ్లారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ లక్ష్మీ నగర్ కాలనీలో నివాసం ఉండే లోకనాథ్ రెడ్డి కన్సిటెంట్ గా పనిచేస్తాడు. ఆగస్టు 28న కుటుంబంతో కలిసి ఇంటికి తాళం వేసి విజయవాడలో నివాసం ఉండే కూతురు దగ్గరకు వెళ్లారు. గురువారం సాయంత్రం లోక్ నాథ్ రెడ్డి ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో వాచ్మెన్ చూసి లోకనాథ్ రెడ్డికి సమాచారము ఇచ్చారు. దీంతో లోకనాథ్ రెడ్డి రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా 50 తులాల బంగారం, రూ 2.3 లక్షల నగదు పోయినట్లు గుర్తించాడు . ఇదే విషయాన్ని రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష

బుద్వేల్, సెప్టెంబర్6(ప్రభాత ఉదయం) : మైలార్ దేవ్ పల్లి అలీ నగర్ లోని మహమ్మద్ నజీర్ స్క్రాప్ కంపెనీలో పనిచేసే బీహార్ కు చెందిన పుడాన్ సాహూ( 28 ) అనే కార్మికుడు 2022లో ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయంపై అప్పట్లో రాజేంద్రనగర్ ఏసీపీగా ఉన్న అశోక్ చక్రవర్తి కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం రాజేంద్రనగర్ ఫోక్సోకోర్టు పుడాన్ సాహు కు 20 సంవత్సరాల కారాగార శిక్షతోపాటు రూ.8 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువడించారు. మైనర్ బాలికకు నష్టపరిహారంగా రూ. 3 లక్షలు ఇవ్వాలని కోర్టు తీర్పు చెప్పిందని మైలార్ దేవ్ పల్లి ఇన్స్ పెక్టర్ పి. నరేందర్ తెలిపారు.





కరెంటు తీగెలపై పడ్డ చెట్టు కొమ్మలు.. పండ్ల దుకాణం వద్ద ఉన్న గొడుగు క్రిందకు వెళ్లి దాచుకున్న ప్రయాణికులు

## విద్యుత్ వైర్లపై పడిన చెట్టు కొమ్మలు

### మధ్యాహ్నం 5 గంటలకు దంచి కొట్టిన వాన

బుద్వేల్, సెప్టెంబర్6(ప్రభాత ఉదయం): శుక్రవారం మధ్యాహ్నం ఐదు గంటల సమయంలో కురిసిన వర్షానికి మోహన్ రెడ్డి నగర్ నుంచి శివ రాంపల్లి వెళ్లే రహదారిలో చెట్టు కొమ్మలు విరిగి కరెంటు తీగలపై పడ్డాయి. దీంతో మోహన్ రెడ్డి నగర్ బస్తీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. మోహన్ రెడ్డి నగర్ నుంచి శివరాంపల్లి వెళ్లడానికి రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి.

**హఠాత్తుగా వర్షం పడడంతో :**

శుక్రవారం హఠాత్తుగా వర్షం పడడంతో వాహన దారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు . వర్షానికి బుద్వేల్ లో బస్ స్టాప్ లో నిలబడడానికి చోటు లేకపోవడంతో, పండ్లు విక్రయించే వారు ఏర్పాటు చేసుకున్న గొడుగుల కిందికి వెళ్లి ప్రయాణికులు తలదాచుకున్నారు.

**రాత్రుళ్ళు జోరుగా కురుస్తున్న వాన :**

ప్రతిరోజు రాత్రి 11 గంటలు దాటిన తర్వాత వర్షం జోరుగా పడుతుంది. దీంతో గుడిసెలు, చిన్నచిన్న ఇళ్లలో ఉంటున్న వారు ఇబ్బందులు పడుతున్నారు.





గుండెపోటుతో మరణించిన తేజేశ్వర్.. తేజేశ్వర్ మృత దేహం

## గుండెపోటుతో ఒడిసా వాసి మృతి

బుద్వేల్, సెప్టెంబర్6(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ పీ వీ ఎక్స్ ప్రెస్ వే ఫ్లై ఓవర్ పై ఒడిశా కు చెందిన తేజేశ్వరరావు (40) గుండెపోటు తో మరణించారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. ఒడిసా కు చెందిన తేజేశ్వర్ బ్రతుకు దేరువు కోసం నగరానికి వచ్చి షాద్ నగర్ లో ఉంటున్నాడు. మైక్రో ఫైనాన్స్ లో పనిచేస్తున్నాడు. శుక్రవారం షాద్ నగర్ నుండి క్యాబ్ లో ఓల్డ్ బోయిన్ పల్లి లో ఉండే స్నేహితుడు త్రివిక్రమ్ వద్దకు బయలుదేరాడు. ఆరాంఘర్ వద్ద కు రాగానే పీవీ నర్సింహ రావు ఫ్లై ఓవర్ పై పిల్లర్ నంబర్ 298 వద్ద వాంతులు వస్తున్నాయని క్యాబ్ ను పక్కన ఆపమని చెప్పాడు. క్యాబ్ ఆపగా బయటకు దిగిన తేజేశ్వర్ రక్త వాంతులు చేసుకుని మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఓల్డ్ బోయిన్పల్లికి చెందిన మిత్రుడు త్రివిక్రమ్ ను పిలిపించారు. గత కొంతకాలంగా తేజేశ్వర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని త్రివిక్రమ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎలా మృతి చెందాడు ...అనే కోణంలో క్లూస్ టీమ్ తో పాటు రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు . తేజేశ్వరరావు కుటుంబ సభ్యులకు పోలీసుల సమాచారం అందజేశారు . షాద్ నగర్ నుండి బయలుదేరి న కుటుంబ సభ్యులు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



పత్తి కుంట కొలను ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు పర్యావరణ గణపతిని బహుకరిస్తున్న అధికారులు

## పత్తికుంటను సందర్శించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

బుద్వేల్,సెప్టెంబర్6(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని పత్తి కుంట చెరువును భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు,అధికారుల బృందంతో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు గల ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల నిర్వాహకులు శోభా యాత్రను క్రమపద్ధతిలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ, పోలీసు,విద్యుత్తు , అధికారులతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్,గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్,ఈఈ నాగేందర్ గౌడ్,రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో,ట్రాఫిక్,విద్యుత్ అధికారులు,స్థానిక నాయకులు కోరని దయానంద్,జి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ ఈ రామ్మోహన్ కు పుష్పగుచ్చం అందజేస్తున్న టిఆర్‌ఎస్ వి కే నాయకులు

## రాజేంద్రనగర్ నూతన విద్యుత్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్‌ను కలిసిన టిఆర్ వి కె ఎస్ యూనియన్ నాయకులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ నూతన ఎస్ ఈ శ్రీ రామ్ మోహన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మెహిదీపట్నం లో నానల్ నగర్ లో గల రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ ఈ శ్రీరామ్మోహన్ ను కలిసి పుష్పగుచ్చల అందజేసే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అర్జున్, రాజు, సురేష్, అశోక్, ప్రశాంత్

## పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలి




గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని డాక్టర్ అనీష్, రేవులపల్లి సెక్టార్ అంగన్‌వాడి సూపర్ వైజర్ అరుణమ్మ సూచించారు. పోషణ మాసోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ధరూర్ మండలం చింతరేవుల గ్రామంలో పోషణ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సూపర్ వైజర్ అరుణమ్మ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలుగుతారని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, 3నుంచి 6ఏండ్ల లోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



పులిగుట్ట దుర్గా భవాని అమ్మ వారి దేవాలయాన్ని సందర్శించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చిత్రంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్ తదితరులు



దుర్గా భవాని అమ్మ వారిని దర్శించు కుంటున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

## అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

బుద్వేల్, సెప్టెంబర్6(ప్రభాత ఉదయం): మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడ వాంబే కాలనీ పులి గుట్ట పైన ఉన్న దుర్గా మాత విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసారని, వారిపై చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన ఆలయాన్ని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విగ్రహ ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. అమ్మవారి విగ్రహాన్ని పునః ప్రతిష్టాపన,పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పేర్కొన్నారు.

**బాధ్యులపై కఠిన చర్యలు : డీసీపీ చింతమనేని శ్రీనివాస్**

ఇటీవల దేవాలయాలకు సంబంధించిన వరుస సంఘటనల దృష్ట్యా అప్రమత్తం అయ్యామని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు. దేవలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద నిరంతరం నిఘా, పెట్రోలింగ్, పోలీసు భద్రతను పెంచుతున్నామన్నారు. దేవాలయాల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, అర్చకులు, పూజారులు, ఆలయ నిర్వాహకులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని డీసీపీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికల సమాచారాన్ని తక్షణమే సమీపంలోని పోలీసులకు లేదా 100కు ఫోన్ చసి సమాచారం ఇవ్వాలని కోరారు. కొంతమంది ఆకతాయిలు ఉదేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చు పెడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, నరేందర్,మైలార్ దేవ్ పల్లి పోలీసు స్టేషన్ ఎస్సై నాయుడు,పోలీసు సిబ్బందితో కలసి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాలతి,ప్రసాద్,సిహెచ్ లావణ్య రెడ్డి,హన్మంతురెడ్డి, అరుణ్ కుమార్,సిహెచ్.భాగ్యలక్ష్మీ,నరసింహ, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి, శాంతికి వ్యవసాయమే ఆధారం

## భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాతక్

హైదరాబాద్, సెప్టెంబరు 6(ప్రభాత ఉదయం) ఇప్పటికీ భారతీయ వ్యవసాయం పైనే 45 నుంచి 50% జనాభా ఆధారపడి జీవనం సాగిస్తున్నారని భవిష్యత్తులో సైతం దేశ ప్రగతి, దేశ శాంతి అన్ని కూడా వ్యవసాయ రంగం పైన ఆధారపడి ఉంటాయని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాతక్ అన్నారు. హైదరాబాదులోని కన్హ శాంతి వనంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6,7 తేదీలలో రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన భారతీయ వ్యవసాయ వైస్ ఛాన్సలర్ ల జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమాన్షు పాతక్ మాట్లాడుతూ... ఇతర దేశాల ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశ వ్యవసాయం పూర్తిగా విభిన్నమైనదని, భారత దేశంలో వ్యవసాయం అంటే సంప్రదాయం, చరిత్ర, సంస్కృతితో ముడిపడి ఉన్న జీవన విధానమని, అందుకే భారతదేశానికి వ్యవసాయమే వెన్నుముక అని చెప్పారు. 1947 స్వతంత్రం వచ్చే నాటికి వ్యవసాయం పైన ఆధారపడిన భారతీయ జనాభా 75 నుంచి 80 శాతం ఉంటే, ఇప్పటికి కూడా 45 నుంచి 50% తో అత్యధిక ఉపాధి కల్పిస్తున్న రంగంగా వ్యవసాయమే ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికీ వ్యవసాయంలో మహిళలదే ప్రధాన పాత్ర అని ఆయన గుర్తు చేశారు. 2047 నాటికి సాధించబోయే వికసిత్ భారత్ కు, వికసిత్ కృషి, అంటే వ్యవసాయ పురోభివృద్ధి మూలాధారం కాబోతుందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం చేయడం అంటే ప్రకృతికి అతి దగ్గరగా జీవించడమే అని తెలిపారు. పదివేల సంవత్సరం క్రితం మొదలైన వ్యవసాయానికి, నేటి వ్యవసాయానికి టెక్నాలజీ, సృజనాత్మకత జోడించబడిందని తెలిపారు. అంటే మొదటి మానవుడు జీవనం సాగించినప్పుడు ఫుడ్ గ్యాదరర్స్ గా ఉండేవారిని, ఆ తర్వాత ఫుడ్ హంటర్స్ గా మారారు. ఇప్పుడు సొంతంగా ఆహారాన్ని పండించే స్థాయికి ఎదగడంలో వ్యవసాయమే కీలక పాత్ర వహించింది అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలంటే పర్యావరణ సహిత, టెక్నాలజీ సహిత, మార్కెట్ సహిత, జెండర్ సైత, సంప్రదాయ మూలాలపై పనిచేయాలని డాక్టర్ హిమాన్షు పాతక్ పేర్కొన్నారు. వ్యవసాయం స్థితిగతులు, తీరుతన్నులు, జీవన గమనంలో వ్యవసాయ ప్రాధాన్యతను మరింత మరింతగా చేర్చేందుకు గాను పాఠశాలలు, కళాశాలలు, సమాజంలోకి భారీగా ఈ ఆవశ్యకతను తీసుకుపోవలసిన అవసరం ఉందని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లకు ఆయన పిలుపునిచ్చారు. అన్ని స్థాయిల్లో వ్యవసాయ విద్యను ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించనున్నట్టు ఆయన తెలిపారు.వ్యవసాయం శాశ్వతం అని, మానవ మనుగడకు అదే ఆధారమని శ్రీ రామచంద్ర మిషన్ గ్లోబల్ హెడ్ రెవరర్ దాజీ అన్నారు. మొక్కలు మరింతగా మానవాళికి ఉపయోగపడేలా పరిశోధన చేపట్టాలని కోరారు. సముద్రపు మొక్కలు మానవ ఆరోగ్యంలో, పోషణలో పలు విధాలుగా ఉపయోగపడతాయని వాటిపైన ముమ్మర పరిశోధన చేపట్టాలని కోరారు. వ్యవసాయం లేకపోతే మానవజాతి సుస్థిర జీవన మనుగడ ప్రశ్నార్థకమైతుందని దాజి తెలిపారు.అత్యంత త్వరలో సర్టిఫికెట్ కోర్సులు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ ప్రోగ్రాం పై మార్గదర్శకాలు, జాతీయ నూతన వ్యవసాయ విద్యా విధానం మార్గదర్శకాలు, డ్యూయల్ డిగ్రీస్, జాయింట్ డిగ్రీస్ పైన మార్గదర్శకాలు అత్యంత త్వరలోనే విడుదల చేస్తామని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.సి అగ్రవాల్




పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినుల శాతం రోజురోజుకు పెరుగుతుందని, ఇప్పటికే 65% పైగా ఉందని, అందుకే డిగ్రీ స్థాయిలో విద్యార్థినులను, మహిళలను ఎలా గౌరవించాలి అనే అంశాల పైన సైతం అందర్నీ ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉందని, వీటిని సంబంధిత డిగ్రీలలో పాఠ్యాంశాలుగా చేర్చాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బి. నీరజా ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓట్ ఆఫ్ థాంక్స్ తెలిపారు. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఒకేషనల్ కార్యక్రమాల్లో 2020 జాతీయ విద్యా విధానం అమలుపైబీ అలాగే వ్యవసాయ విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో చర్చ జరిగింది. ఈ జాతీయ సదస్సులో 50 మందికి పైగా వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, వర్సిటీ అధికారులు, ప్రొఫెసర్లు, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నిపుణులు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీల ఉద్యోగుల నిరసన పోస్టర్ విడుదల

మెహదీపట్నం, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం) విద్యుత్ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల నిరసన ర్యాలీ పోస్టర్ ను శుక్రవారం మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల విద్యుత్ కార్యాలయంలో ఉద్యోగ సంఘం ప్రతినిధులు విడుదల చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డి ఇ(టెక్నికల్)లు రామచంద్రయ్య, దామోదర్ రావు, అకౌంట్స్ ఆఫీసర్లు రవీందర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు మధు, చంద్రశేఖర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు



హిందూ గణేష్ వికాస్ ఉత్సవ కమిటీ పూజల్లో పాల్గొన్న ఏసీబీ

## శంషాబాద్ హిందూ వికాస్ గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణేష్ ప్రతిమల పంపిణీ

శంషాబాద్, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం) శంషాబాద్ మున్సిపాలిటీలో హిందూ వికాస్ గణేష్ ఉత్సవ్ కమిటీ తరపున, కాలుష్య నివారణలో భాగంగా 1100 మట్టి వినాయక విగ్రహాలను, కొబ్బరికాయ, పండ్లను ఉచితంగా పంపిణీ చేశారు .ఈ కార్యక్రమాన్ని శంషాబాద్ ఏసీబీ శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ బాలరాజు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు.



భక్తులకు మట్టి వినాయకుడు అందజేస్తున్న ఉత్సవ కమిటీ



## మట్టి గణపతిని పూజిద్దాం

### మాజీ ఎంపీపీ గుంత మౌనిక మురళి

కొత్త కోట,సెప్టెంబర్6(ప్రభాత ఉదయం) మట్టి గణపతులను పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదామని కొత్తకోట మండలం మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గుంత మౌనిక మల్లేష్ మట్టి గణపతి ప్రతిమలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ మాట్లాడుతూ... మట్టి గణపతిని పూజించి భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించడం శ్రేయస్కరమని, ప్రకృతి వరప్రసాదమైన మట్టి విగ్రహాలను ఉపయోగించి మన చెరువులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి , నాయకులు రూమండ్ల పరమేష్ జగతి పాల్గొన్నారు.

## నూతనంగా పిసిసి అధ్యక్షులుగా నియమితులైన మహేష్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన రథసారథి పిసిసి అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహేష్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసే అధిష్టానం మన్ననలు పొందారు. పార్టీ కోసం అధికారంలోకి రావడానికి మహేష్ గౌడ్ ఎంతో కృషి చేశారని సతీష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మహేష్ గౌడ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేకూరుతుందని తెలిపారు.



నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను శాలువాతో సత్కరిస్తున్న కలిసిన శేరి సతీష్ రెడ్డి

## జాతీయ లోక్ అదాలత్‌లో హైకోర్టు, జిల్లా కోర్టుల్లో 10,33,051 కేసులు పరిష్కారం

### తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి



తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి

హైదరాబాద్, సెప్టెంబరు 6(ప్రభాత ఉదయం)జాతీయ లోక్ అదాలత్‌లో హైకోర్టు, జిల్లా కోర్టుల్లో 10,33,051 కేసులు పరిష్కారం అయ్యాయని తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి తెలిపారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కాన్ఫరెన్స్ హాల్‌లో మీడియాతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...జూన్ ఆరో తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించిన 2వ జాతీయ లోక్ అదాలత్‌లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది అన్నారు.,జూన్ 8వ తేదీ పరిష్కరించబడిన కేసుల్లో లబ్ధిదారులకు రూ.750 కోట్ల మొత్తాన్ని పరిహారంగా అందించారన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 5,71,486 ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించబడ్డాయి, 4,61,565 పెండింగ్ కేసులు పరిష్కరించబడ్డాయని ఆయన వెల్లడించారు. ఈనెల 28న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ పై ఆయన చర్చించారు. జాతీయ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని, తమ సివిల్ వివాదాలను , క్రిమినల్ కేసులను కూడా పరిష్కరించుకోవాలని న్యాయవాదులందరినీ అభ్యర్థించారు. లోక్ అదాలత్‌లో కేసును పరిష్కరించడం వలన వ్యాజ్యం ముగుస్తుందని, పరిష్కారానికి వ్యతిరేకంగా తదుపరి వ్యాజ్యం ఉండదు, తద్వారా డబ్బు , సమయం ఆదా అవుతుందన్నారు.



పిసిసి నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సన్మానిస్తున్న సానెం శ్రీనివాస్ గౌడ్

## మహేష్ కుమార్ గౌడ్‌కు పిసిసి ప్రెసిడెంట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సానెం శ్రీనివాస్ గౌడ్

శంషాబాద్,సెప్టెంబర్ 6( ప్రభాత ఉదయం) తెలంగాణ పిసీసీ నూతన అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్ ను నియమించడం పట్ల పిసిసి మాజీ కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పిసిసి పగ్గాలు అప్పజెప్పడం ఎంతో సంతోషించేదగిన విషయమై ఆయన పేర్కొన్నారు. మొదటినుంచి పార్టీ పటిష్టానికి అంకితభావంతో పనిచేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కు తగిన గుర్తింపుని ఇవ్వడం పట్ల ఆయన అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ గౌడ్ నాయకత్వంలో పార్టీ గ్రామస్థాయి నుండి పటిష్టంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత

## ఘనంగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత జన్మదిన వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరిత జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. జన్మదినం సందర్భంగా సరిత తిరుపతయ్య దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.. మాజీ జెడ్పీచైర్ పర్సన్ సరిత భవిష్యత్తులో అనుకున్నది సాధిస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉన్నతమైన పదవులు చేపట్టాలని సంపూర్ణ ఆయురారోగ్యాలతోను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతోను జీవించాలని భగవంతుడుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యలర్తలు వారికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో 50 లక్షల పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలి

### బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్

హైదరాబాద్, సెప్టెంబరు 6(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో 50 లక్షల పార్టీ సభ్యత్వ నమోదు నువ్వు చేపట్టాలని పార్టీ శ్రేణులకు బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి సభ్యత్వ నమోదుపై జరిగిన సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపడుతున్న దేశ ప్రగతి కోసం చెప్పడుతున్న అభివృద్ధి, పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి జిల్లా సభ్యత్వ ప్రభరీలు, సహ ప్రభరీలుగా నియమించారు. బొక్క బాల్ రెడ్డి ను జోగులాంబ గద్వాల్ జిల్లా సభ్యత్వ సహ ప్రముఖ నియమించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మాజీ శాసనమండలి పక్ష నాయకులు ఎన్ రామచంద్రరావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ తివారి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, కుమారి బంగారు శృతి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.




భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న జగదీశ్వర్ గౌడ్

## మట్టి గణపతులనే పూజిద్దాం.... పర్యావరణాన్ని కాపాడుకుందాం

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్.

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం) పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మట్టి గణపతి పూజించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జలకన్య కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ నాయకులు, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి జగదీశ్వర్ గౌడ్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాలనే గొప్ప సంకల్పంతో ప్లాస్టిక్ నివారణ చర్యలో భాగంగా మకజొన్నతో తయారు చేసిన స్టార్చ్ బ్యాగులను వాడాలన్నారు. గణేశ్ నవరాత్రి వేడుకల్లో ప్రజలు మట్టి విగ్రహాలను నెలకొల్పి చవితి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. వినాయకుడు నగర ప్రజల సకల విఘ్నాలను తొలగించి ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలను ప్రసాదించాలని అర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్ రావు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్ పట్వారీ శశిధర్, నవీన్ రెడ్డి, రెహ్మాన్, రవి, వాసు, సంగమేష్, మౌలానా, స్వరూప్, రూబెన్, శివ, లింగం, రమేష్, ప్రభాకర్, లింగం, షాహిద్, బాజిబాబు, శ్రీనివాస్ గౌడ్, హరనాథ్ గౌడ్, ప్రసాద్, శ్రీనివాస్, రమేష్, వెంకట్ రమణ, మహిళలు సత్తుర్ శిరీష, దుర్గ, లహరి డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం

### మాజీ జెడ్ పి టి సి పొగాకు విశ్వేశ్వర్

కొత్త కోట,సెప్టెంబర్6 (ప్రభాత ఉదయం) ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని కొత్తకోట మండలం మాజీ జెడ్ పి టి సి పొగాకు విశ్వేశ్వర్ అన్నారు.శుక్రవారం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 15వ వార్డు ఎస్సి కాలనీలో కమలమ్మ, రాణి ఇంటి ముందు..పాత ఇంటి గోడ కూలి కమలమ్మ ఇంటి నల్లాతో పాటులి..ఇంటి ముందు నడవడానికి రాకుండా అంతరాయం కరిగిండి. ఈ విషయాన్ని కౌన్సిలర్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించటంతో వెంటనే స్పందించి మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషిని,మున్సిపల్ కమిషనర్ సూర్య నారాయణ లు వెంటనే స్పందించి పాత గోడలు తొలగించారు. వార్డు కౌన్సిలర్ ఖాజా కోరగా..మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖెషిని విశేశ్వర్ , మున్సిపల్ కమిషనర్ సూర్య నారాయణ కి..మున్సిపల్ సిబ్బందికి అప్రమత్తం చేసి వార్డుకు చెందిన కమలమ్మ , రాణి కుటుంబాల జీవనానికి అంతరాయం కలగకుండా పాత గోడలను..రాబోయే వర్షాలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి మున్సిపల్ డోజర్ ద్వారా శిధిలావస్థకు గురైన పాత ఇంటి గోడలను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా లివార్డు ఎస్సి కాలనీ బాధిత కుటుంబాల తరపున మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖెషిని విశ్వేశ్వర్ ,కమీషనర్ సూర్య నారాయణ , కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.